ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# క్వాంటం వ్యాలీ హాక్‌థాన్‌లో 'లెండి' ప్రతిభ

ప్రజాశక్తి- డెంకాడ

జొన్నాడలోని లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు, ప్రతిష్ఠాత్మకమైన అమరావతి క్వాంటం వ్యాలీ హాక్‌థాన్ నార్త్ కోస్టల్ రీజియనల్స్‌లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈ నెల 10న విశాఖలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని యువ ఇంజనీర్ల భవిష్యత్‌కు అవసరమైన ఫ్యూచర్-రెడీ నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా చేపట్టారు. ఇంజినీరింగ్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే దిశగా నిర్వహించిన హాక్‌థాన్‌లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి 35 బృందాలు పాల్గొనగా లెండి నుంచి పాల్గొన్న రెండు బృందాలు విజయం సాధించాయని డీన్ డాక్టర్ వసంత్, కెవై మార్గదర్శకత్వం, పి. సంగీత చెప్పారు. ఈ బృందాలు ఈనెల 13న అమరావతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకథాన్‌కు అర్హత సాధించాయన్నారు.

Date: 2025-09-12, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రజ్యోతి

## లెండి విద్యార్థులు..

డెంకాడ: జొన్నాడ వద్దగల లెండి కళాశాల విద్యార్థులు అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ నార్త్ కోస్టల్ రిజియనల్స్‌లో విజేతలుగా నిలిచారు. ఈ పోటీలు విశాఖలోని గాయత్రీ విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. వాటిలో లెండి నుంచి పాల్గొన్న రెండు బృందాలు విజేతలుగా నిలిచాయి. డీన్ ఐఐసీ డా.వసంత్ కేవై మార్గదర్శకత్వం, పి.సంగీత మెంటార్‌షిప్‌లో ఈ విజయం వరించినట్లు వారు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ డా.హరిబాబు విజేతలను అభినందించారు.

12/09/2025 | Vizianagaram District | Page : 7
Source : https://epaper.andhrajyothy.com

విశాలాంధ్ర

## అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్‌లో లెండి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – డెంకాడ: జొన్నాడలోని లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ ఐ ఈ టి) విద్యార్థులు, ప్రతిష్ఠాత్మకమైన అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ – నార్త్ కోస్టల్ రీజియనల్స్‌లో విజేతలుగా నిలిచి తమదైన శైలిలో వారు విశ్వసించే పోటీతత్వాన్ని ప్రదర్శించారు. ఈ పోటీ 2025 సెప్టెంబర్ 10న విశాఖలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో (జిడిపిఇ) జరిగింది. ఇంజినీరింగ్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే దిశగా నిర్వహించబడ్డ హాకథాన్‌లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విచ్చేసిన 35 బృందాలు పాల్గొన్నాయి. వాటిలో లెండి నుండి పాల్గొన్న రెండు బృందాలు విజేతలుగా నిలిచాయి. డీన్ ఐఐసీ వసంత్ కే.వై. మార్గదర్శకత్వం, పి.సంగీత మెంటార్‌షిప్ లో ఈ విజయం వరించినట్లు వారు చెప్పారు. ఈ రెండు బృందాలు రాబోయే స్టేట్ లెవల్ హాకథాన్ (13 సెప్టెంబర్ 2025, అమరావతిలో జరుగనున్న పోటీ)కు అర్హత సాధించాయి. విజేతల బృందం జి. సైలజ (ఐ ఐ సీఎస్ఈ) నాయకత్వంలో (జి. సైలజ, కె.వి. హిరన్ మావి, కె. నమ్రత, జె. ఇందుమతి, జి. బాలు, కుమార్) క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ (బిబి84 ప్రోటోకాల్) సిమ్యులేటర్ రూపొందించింది.



ద్వితీయ స్థానం సాధించిన బృందం, బి. అప్పలరాజు (ఐ ఐ ఐసీఎస్ఈ) నాయకత్వంలో (బి. అప్పలరాజు, జ్యోత్స్న అర్ధహకుల, డి. సురేష్, ఇ. భాను శంకర్, చ. హేమంత్ కుమార్ (ఈఈఈ), కె. జ్యోత్స్న) క్వాంటం మెషిన్ లెర్నింగ్ (ఓ ఎం ఎల్) ఫ్రేమ్‌వర్క్ రూపొందించింది. వీరిని ప్రిన్సిపాల్ డా. వి.వి. రామా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డా. హరిబాబు తమ్మినేని, డా. వి. అంజి రెడ్డి, అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఏ. రామారావు అభినందించారు.

Date: 12/09/2025, Edition: 100(Vizianagaram), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

ఈనాడు
epaper.eenadu.net

# రాష్ట్రస్థాయి హ్యాక్‌థాన్.. ప్రతిభ చూపెన్

డెంకాడ, న్యూస్‌టుడే: అమరావతిలో ఈనెల 13న జరగనున్న రాష్ట్రస్థాయి హ్యాక్‌థాన్ పోటీలకు డెంకాడ మండలంలోని లెండి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామా రెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 10న విశాఖలోని గాయిత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకనాథ్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాల బృందాలు ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అంతా క్వాంటమ్ టెక్నాలజీ ఆధారంగానే సాగుతుందన్నారు. ప్రథమ స్థానంలో జి.శైలజ, కేవీ.హిరణ్మయి, కె.నమ్రత, జె.ఇందుమతి, జి.బాలు, కుమార్, ద్వితీయ స్థానంలో బి.అప్పలరాజు, జ్యోత్స్న, డి.సురేష్, ఇ.భానుశంకర్, హేమంత్‌కుమార్ బృందం నిలిచిందన్నారు. విజేతలను వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అంజిరెడ్డి, కంప్యూటర్ విభాగాధిపతి రామారావు తదితరులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న లెండి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

Date : 12/09/2025 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo :

సాక్షి

# లెండి విద్యార్థుల ప్రతిభ



లెండి విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

**డెంకాడ:** జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హ్యాకథాన్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. విశాఖలోని గాయత్రీ విద్యాపరిషత్‌లో గురువారం జరిగిన అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ పోటీల్లో నార్త్‌కోస్టల్ రీజనల్‌లో కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఇంజినీరింగ్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు హ్యాకథాన్ పోటీలు నిర్వహించగా.. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 35 విద్యార్థి బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. వీటిలో లెండి కళాశాల నుంచి డీన్ వసంత, సంగీత మెంటార్‌షిప్‌లో రెండు బృందాలు పాల్గొన్నాయి. జి.శైలజ నాయకత్వంలో సిమ్యులేటర్ రూపొందించగా.. ప్రథమ బహుమతి లభించింది. బి.అప్పలరాజు నాయకత్వంలో క్వాంటం మిషన్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్ రూపొందించగా ద్వితీయ బహుమతి వచ్చింది. దీంతోవీరికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు, వి.అంజిరెడ్డి, విభాగాధిపతి ఎ.రామారావు, అధ్యాపకులు అభినందించారు.

12/09/2025 | Mana Vizianagaram | Page : 11
Source : https://epaper.sakshi.com/

# అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్‌లో మొదటి, ద్వితీయ స్థానాలను సాధించిన లెండి విద్యార్థులు




డెంకాడ, సెప్టెంబర్ 11(ఆంధ్రప్రభ): జొన్నాడలోని లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ఐఈటి) విద్యార్థులు, ప్రతిష్ఠాత్మకమైన అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ - నార్త్ కోస్టల్ రీజియనల్స్‌లో విజేతలు గా నిలిచి తమదైన శైలి లో వారు విశ్వసించే పోటీ తత్వాన్ని ప్రదర్శించారు. ఈ పోటీ 2025 సెప్టెంబర్ 10న విశాఖ లోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది.దేశంలోనే తొలిసారిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్మించ తలపెట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం టెక్నాలజీస్ కేంద్రంగా ఎదగడం తో పాటు, యువ ఇంజనీర్లకు భవిష్యత్‌కు అవసరమైన ఫ్యూచర్-రెడీ నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా ముందుకు జరుగుతున్న విషయం అందరికి విదితమే. ఇందులో భాగంగా ఇంజినీరింగ్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే దిశగా నిర్వహించబడ్డ హాకథాన్‌లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విచ్చేసిన 35 బృందాలు పాల్గొన్నాయి. వాటిలో లెండి నుండి పాల్గొన్న రెండు బృందాలు విజేతలుగా నిలిచాయి. డీన్ డా. వసంత్ కే.వై. మార్గదర్శకత్వం, పి. సంగీత మెంటార్షిప్ లో ఈ విజయం వరించినట్లు వారు చెప్పారు. ఈ రెండు బృందాలు రాబోయే స్టేట్ లెవల్ హాకథాన్ ఈనెల 13న అమరావతిలో జరుగనున్న పోటీ కు అర్హత సాధించాయి.విజేతల బృందం, జి. సైలజ (111 సి ఎస్ ఈ) నాయకత్వంలో (జి. సైలజ, కె.వి. హిరన్ మావి, కె. నమ్రత, జె. ఇందుమతి, జి. బాలు, కుమార్) క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ (బిబి84 ప్రోటోకాల్) సిమ్యులేటర్ రూపొందించింది. ఇది సూపర్‌పోజిషన్, అన్‌సర్టెనిటీ, నో-క్లోనింగ్ థియరమ్ వంటి క్వాంటం సూత్రాలతో సురక్షిత కమ్యూనికేషన్‌ను అందిస్తుంది. ఈ పరిష్కారాన్ని ప్రత్యేకంగా ఒకఐబీఎం క్వాంటం కంప్యూటర్‌పై పరీక్షించారు. ఈ సృజనాత్మకత వారికి మొదటి బహుమతి గా రూ.10,000 నగదు బహుమతి సాధించి పెట్టింది.

ద్వితీయ స్థానం సాధించిన బృందం, బి. అప్పలరాజు (111 సి ఎస్ ఈ) నాయకత్వంలో (బి. అప్పలరాజు, జ్యోత్స్న అర్ధహకుల, డి. సురేష్, ఇ. భాను శంకర్, చ. హేమంత్ కుమార్ (ఈఈఈ), కె. జ్యోత్స్న) క్వాంటం మెషిన్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించింది. ఇది ఆర్థిక లావాదేవీల్లో మోసపూరిత లేదా అసాధారణ ప్యాటర్న్‌ను గుర్తించగలదు.ప్రిన్సిపాల్ డా. వి.వి. రామా రెడ్డి మాట్లాడుతూ:

భవిష్యత్తు, క్వాంటం టెక్నాలజీస్ ఆధారంగానే ముందుకు సాగుతుందని వారి కళాశాల విద్యార్థులు తమ సృజనాత్మకత, నైపుణ్యాలతో ఆ భవిష్యత్తుకు సరిపడే రీతిలో ముందుకు వస్తున్నారని చెప్తూ విజేతలకు మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులను అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్స్ డా. హరిబాబు తమ్మినేని, డా. వి. అంజి రెడ్డి, అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఏ. రామారావు విజేతలను అభినందించారు. విభాగానికి చెందిన అందరు అధ్యాపకులు విద్యార్థులను స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్ లో విజేతలు కావాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.